




" కంటికి కనిపించకుండా కేవలం గాల్లోనే వ్యాప్తి చెంది, దగ్గు, తుమ్ము, తుంపర్లు, తెమడ ద్వారా ఇతరులకు సోకుతూ.. ప్రపంచ మానవాళికి శత్రువుగా మారింది టిబి(ట్యూబర్‌క్యులోసిస్). ఎవరైతే హెచ్ఐవీ, క్యాన్సర్, షుగర్, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారో, రోగనిరోధక శక్తి తక్కువ కలిగి ఉన్నారో వారికి తొందరగా టీబీ బారిన పడటం జరుగుతుంది. ప్రపంచ మానవాళికి పెనుసవాలుగా మారుతున్న టీబీ అంతం మన పంతం కావాలి..'యస్ వి కెన్ ఎండ్ టీబీ..'(ఔను మనం టిబి నీ అంతం చేయగలం) అనేది ప్రాణాంతక టీబీ(ట్యూబర్‌క్యులోసిస్) పట్ల 2023వ ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వ నినాదం. ఈ నినాదం ప్రతి ఒక్కరిదీ కావాలి. టిబి అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత వహించి, తెలియని వాళ్లకు అవగాహన కల్పిస్తే టిబిని అంతం చేయగలమని" కొత్తగూడెం అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత, ప్రముఖ ఎండీ-పల్మనాలజీ(చెస్ట్ అండ్ టిబి స్పెషలిస్ట్) డాక్టర్ బాబురావు. ఇరుకు తెలిపారు. 'వరల్డ్ టిబి డే' పురస్కరించుకుని టిబి వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణ, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలు కెరటం ప్రతినిధితో ముచ్చటించారు. ఆయన తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే...




# కంటికి కనిపించని

ఖమ్, మార్చి26
(కెరటం ప్రతినిధి)

# ప్రమాదకర శత్రువు టిబి



**టీబీ గుట్టు ప్రపంచానికి చాటిన డా.రాబర్ట్ కాక్..**

క్షయ వ్యాధి ఒక అంటు వ్యాధి. ఇది ఊపిరితిత్తులకు, ఇంకా గోర్లు, జుట్టు

## రోజుల తరబడి వచ్చే దగ్గును అశ్రద్ధ చేయవద్దు

కాకుండా శిరస్సు నుండి పాదం వరకు శరీరంలో ఏ భాగానికైనా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మైకోబాక్టీరియా లేదా మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మక్రిమి వలన ఈ వ్యాధి వస్తుంది. ఈ వ్యాధిని కనుకోక్కక ముందు ప్రజలంతా ఎంతో ఆందోళనతో ఉండేవారు. ఏదో తెలియని వింత వ్యాధి సోకుతుందని, ప్రపంచం అంతా అంతం అవుతుందని భావించారు. డా. రాబర్ట్ కాక్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను మొదటి సారిగా మార్చి 24, 1882న గుర్తించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించబడుతుంది. గతంలో స్వచ్ఛమైన గాలి, నీరు, పౌష్టికాహారం ఇస్తే టిబి తగ్గిపోతుందని భావించి టిబి శానిటోరియంలను ఏర్పాటు చేశారు. వీటిల్లో టిబి రోగులను ఉంచి చికిత్స అందించేవారు.

**గాలితోనే క్షయ వ్యాప్తి.. అప్రమత్తతతే ముఖ్యం...**

ఎప్పుడ్కైతె క్షయ జబ్బు ఉన్నవారు దగ్గినా, తుమ్మినా లేదా వూసినా, గాలి ద్వారా వేరే వారికి అంటుకుంటుంది. ఎవరైతే హెచ్ఐవీ, క్యాన్సర్, షుగర్, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారో, రోగనిరోధక శక్తి తక్కువ కలిగి ఉన్నారో వారికి తొందరగా టీబీ ఎటాక్ అయ్యే అవకాశాలున్నాయి. కరోనా మూలంగా రోగ నిరోధక శక్తి తగ్గిన వారిలో, ఎక్కువగా స్టెరాయిడ్స్ వాడుతున్న వారిలో ఎక్కవగా వచ్చే అకాశాలు ఉన్నాయి.

**వ్యాధి సోకిన వారిలో ప్రధానంగా కనిపించే లక్షణాలు..**

రెండు వారాల పాటు దగ్గు, కొద్ది నెలల తేడాలో ఆకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం, రాత్రి పూట చలిజ్వరం రావడం, జ్వరం వచ్చినప్పుడు బాగా చెమట పట్టడం, నీరసంగా అనిపించడం వంటివి

- మార్చి 24, 1882న టీబీ గుట్టు విప్పిన డా.రాబర్ట్ కాక్
- వేల సంవత్సరాల నుంచి మానవాళిని వెంటాడుతున్న మహమ్మారి
- ప్రపంచ మానవాళికి పెనుసవాల్ టీబీ
- టిబి అంతం మనందరి నినాదం కావాలి
- అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత, ప్రముఖ ఎండీ-పల్మనాలజీ(చెస్ట్ అండ్ టిబి స్పెషలిస్ట్) డాక్టర్ బాబురావు
- 'వరల్డ్ టిబి డే' పురస్కరించుకుని కెరటం ప్రత్యేక కథనం..

# కార్యకర్తలే బిఆర్ఎస్ బలం

- కార్యకర్తలు లేనిదే నాయకుడు లేడు
- కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగేలేదు
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- పాల్వంచ మండలం పాండురంగాపురంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం




**శామ్, మార్చి26(కెరటం ప్రతినిధి)**

కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం అని, కార్యకర్తలు లేనిదే నాయకుడు లేడని, కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగేలేదని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పాల్గొని, కార్యకర్తలను ఉద్దేశించి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలమని, కార్యకర్తలు లేనిదే నాయకులు లేరని, కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈరోజు నాయకులు అనుభవిస్తున్న అధికారమని, ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపాటి వాసు, ఎంపిపి మడివి సరస్వతి, వైస్ ఎంపిపి మార్గం గురువయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, పెద్దమ్మ గుడి చైర్మన్ మహిపతి రామలింగం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, చారి, నాయకులు రజాక్, కాసుల వెంకట్, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు ముత్యాల ప్రవీణ్, బేతంశట్టి విజయ్, పూసల కొండల రావు, కలకట్ల నాగిరెడ్డి, సోమ వెంకట్ రెడ్డి, వెంకట్ నారాయణ, ఆడపు చిన్న వెంకటనారాయణ, పవన్, డిష్ నాయుడు, పూసల తిరుపతిరావు, శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, రాజశేఖర్, అశోక్, మున్న, మజీద్, కొయ్యడ శీను, ఈశ్వర్, నగేష్, గంగు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, వివిధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



---

ముఖ్యమైన రోగ లక్షణాలు. చిన్నపిల్లల్లో అయితే బరువు తగ్గడం, ఎదుగుదల ఆగిపోవడం వంటివి కనిపిస్తాయి.



**నిర్ధారణతోనే సత్వర నివారణ...**

టివి వ్యాధిని సత్వర నివారణకు నిర్ధారణ ఎంతో కీలకం. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వాస్ప త్రుల్లో టిబికి సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తారు. టిబి వ్యాధిని గుర్తించేందుకు వివిధ రకా లు పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి లక్షణాలు ఉన్న వారి తెమడ పరీక్ష ద్వారా, ఊపిరితిత్తుల పక్కన నీరు చేరితే ఆ నీరు తీసి పరీక్ష చేయడం ద్వారా నిర్ధారణ చేస్తారు. యూరిన్ పరిక్ష ద్వారా కిడ్నీ, మెదడు వాపు టిబి అను మానం ఉంటే వెన్నులో నుంచి నీరు తీసి, పీసీఆర్ టెక్నిక్‌తో మోలిక్యులర్ డయాగ్నోసిస్ చేసి టిబి వ్యాధిని నిర్ధారించుకుంటారు. ఈ పరీక్షలు ద్వారా టిబిని చాలా ఖచ్చితంగా కనుగొనవచ్చు. కొన్ని సార్లు రోగికి టిబి లక్షణాలు ఉండి, తెమడ పరీక్షలో టిబి నిర్ధారణ కాకపోతే బ్రాంఖోస్కోపి అనే ఊపిరితిత్తుల ఎండోస్కోపీ చేస్తే టిబి నిర్ధారణ అవ్వడానికి అవకాశం ఎక్కువ. పిల్లలు, ఎక్స్‌ట్రా పల్మనరీ టిబి ఉన్న వారిలో కొన్ని రకాల బ్లడ్ టెస్టులను నిర్ధారణ కోసం సహాయం తీసుకోవచ్చు.

**సరైన చికిత్సతో సత్ఫలితాలు...**

టివి వ్యాధిని నయం చేయడానికి సకాలంలో అందించే సరైన చికిత్సతో సత్వర పరిష్కారం ఉంటుంది. చాలా మంది నిర్లక్ష్యం మూలంగానే ప్రాణాల మీదుకు తెచ్చుకుంటున్నారు. వైద్యులు వ్యాధిని నిర్ధారించిన తర్వాత ఏ భాగానికి వ్యాధి సోకింది అన్నది గుర్తిస్తారు. సాధారణంగా టిబి రెండు రకాలుగా ఉంటుంది. ఊపిరితిత్తులకు సోకే దానిని పల్మనరీ టిబి అంటారు. ఊపరితిత్తులు కాకుండా ఇతర శరీర భాగాలకు సోకిన దానిని ఎక్స్‌ట్రా పల్మనరీ టిబి అంటారు. అయితే ఈ రెండింటిలో ఎలాంటిది ఐనా గానీ త్వరగా నయం అయ్యే టిబిని డ్రగ్ సెన్సిటివ్ టిబి అని, కొంచెం మొండిగా త్వరగా నయం కాకుండా ఉండే దాన్ని డ్రగ్ రెసిస్టెన్స్ అంటాం. డ్రగ్ సెన్సిటివ్ లో ట్రిట్‌మెంట్ తేలికగా ఉండడంతో పాటు 6 నుంచి 9 నెలల పాటు సరైన వైద్యం తీసుకుంటే టిబిని జయించవచ్చు. డ్రగ్ రెసిస్టెన్స్‌లో ట్రిట్‌మెంట్ కొంత కష్టతరంగా ఉండడంతో పాటు 9 నుంచి 24నెలల వరకు కోర్సు వాడాల్సి ఉంటుంది. డ్రగ్ రెసిస్టెంట్ అనే టిబి సరైన డోస్ లలో కాకుండా, ఇర్రెగ్యులర్ గా మందులు వేసుకోవడం, టిబి మందులు కొన్ని రోజులు వాడిన తర్వాత చాలా మంది తమకు తగ్గిపోయిందని మందులు అపేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. దీని మూలంగా ప్రాణాలకే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఖచ్చితంగా మందులు ప్రతి రోజు వాడాల్సిందే.

**ముందస్తు అప్రమత్తతతే శిరోధార్యం..**

క్షయవ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు చాలా ముఖ్యం. అందులో భాగంగా కోవిడ్ నిబంధనల మాదిరిగానే చేతులను శుభ్రంగా, తరచుగా కడగాలి. దగ్గినప్పుడు మోచేయి లేదా నోటిని రుమాలతో కప్పడం, టిబి వ్యాధి ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధాలకు దూరంగా ఉండటం వంటివి పాటించాలి. ప్రతి రోజు కనీస వ్యాయామం చేయాలి. రోజువారి దినచర్యలో మంచి మార్పులు ఉండాలి. పౌష్టికాహారం, స్వచ్ఛమైన గాలి, నీరు తీసుకోవాలి. హెచ్ఐవీ, గతంలో టిబి ఉన్న వారు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ చిన్న అనుమానం అనిపించినా ఛాతీ/ఊపిరితిత్తుల స్పెషలిస్ట్ వైద్యుడిని సంప్రదించాలి, అవసరమైన పరీక్షలు చేయించు కోవాలి. పొగత్రాగడం, మద్యపానం వంటివి మానుకోవాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలి. క్షయ (టిబి) వ్యాప్తిని ఆపడానికి అత్యంత ముఖ్యమైన చర్యలు సరైన వెలుతురు(వెంటిలేషన్) కలిగి ఉండటం, వ్యక్తిగత రక్షణ పరికరాలైన మాస్క్, సనిటైజర్, మలినాలు అంటితే చేతులను సబ్బుతో కడుగుతూ ఉండాలి. టిబిని అంతం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వాల సహకారంతో ఎంతో కృషి చేస్తున్నాయి. ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్, స్వచంద సంస్థల సహకారంతో తో ఔను- మనం టిబిని అంతం చేయగలం.

# దేశ చరిత్రలో చీకటి రోజు

- రాహుల్ గాంధీపై అనర్హత వేటు రాజకీయ కక్ష సాధింపే
- అశ్వారావుపేట కాంగ్రెస్ ఎంపీటీసీ వేముల భారతి



**శామ్, మార్చి25(కెరటం ప్రతినిధి)**

రాహుల్ గాంధీ పై పార్లమెంటు నుంచి బహిష్కరణ వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా అశ్వారావుపేట కాంగ్రెస్ ఎంపీటీసీ వేముల భారతి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని, ఇది మోడీ దూరంహంకారానికి, నియంతృత్వానికి, పరాకాష్టకి నిదర్శనమన్నారు. మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోయిందని, దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అనర్హత వేటు వేసి మోడీ పతనానికి కొనితెచ్చుకుంటున్నారని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం పెరికిపంద చర్యని, స్వాతంత్రం తెచ్చిన కుటుంబంలోని రాహుల్ గాంధీకే రెండు ఏళ్ల శిక్ష విధిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని, రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును సైతం తమ హేయమైన చర్యలకోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం అవమానకరం అని, ప్రతిపక్ష నాయకుల ను వేధించడం పరిపాటిగా మారిపోయిందని, బీజేపీ ప్రభుత్వం వైఫల్యా లను ఎండగడుతున్న రాహుల్ గాంధీ పై అనేక తప్పుడు కేసులతో కక్షసా ధింపు చర్యలకు పాల్పడుతోందని, ఎలాంటి కేసులకైనా కాంగ్రెస్ పార్టీ బెదరదని, రాహుల్ గాంధీనాయకత్వంలో దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు, నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అశ్వారావుపేట కాంగ్రెస్ ఎంపీటీసీ వేముల భారతి తెలిపారు.




# ఉత్తమ సేవలకు పురస్కారాలు

- చుంచుపల్లి మండలంలో రెండు పంచాయతీలు ఎంపిక
- గౌతంపూర్, అంబేద్కర్ నగర్ పంచాయతీల సర్పంచులకు ఘన సత్కారం

**శామ్, మార్చి25(కెరటం ప్రతినిధి)**

నేషనల్ పంచాయతీ అవార్డ్స్ 2021-22 సంవత్సరంనకు సంబంధించినటువంటి జాతీయ పంచాయతీ పురస్కారాలు ఐడిఓసి సమావేశ మందిరం నందు కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం చేతుల మీదుగా జిల్లా స్థాయి అవార్డులను శనివారం ప్రదానం చేశారు. ఇట్టి అవార్డులకు గాను చుంచుపల్లి మండలం నుంచి ఆరోగ్యవంతమైన పంచాయతీ, సంపూర్ణ వాటర్ విభాగాలలో గౌతంపూర్ గ్రామ పంచాయతీ రెండు పురస్కారాలు, క్లీన్ అండ్ గ్రీన్, సోషల్ సెక్యూరిటీ విభాగాలలో అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ రెండు పురస్కారాలు స్వీకరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మి రమాకాంత్, డీఆర్డీవో జి. మధుసుదన్ రాజు, చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత, బాధావత్ శాంతి ఎంపీపీ చుంచుపల్లి, సకినాల రమేష్ ఎంపీడీవో చుంచుపల్లి, గుంటి సత్యనారాయణ ఎంపీవో చుంచుపల్లి, పోడియం సుజాత సర్పంచ్ గౌతంపూర్ గ్రామ పంచాయితీ, ఇస్లావత్ జగదాంబ సర్పంచ్ అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయితీ, షర్మిల పంచాయతీ కార్యదర్శి గౌతంపూర్ గ్రామ పంచాయితీ, ఎన్.అరుణ పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయితీ, పంచాయితీ కార్యదర్శి ఎన్‌సీహెచ్ రఘుతో పాటు జిల్లాలోని (9) మండలాల లోని (27) గ్రామపంచాయితీల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.